## విషయసూచిక


| నెం. | విషయం | పేజి |
|---|---|---|
| 1. | ఖుర్‌ఆన్ మనందరి జీవిత సంవిధానం | 6 |
| 2. | గత మతగ్రంథాలు | 8 |
| 3. | తొలి దివ్యావిష్కృతి | 11 |
| 4. | ఖుర్‌ఆన్ అవతరణ విధానాలు | 15 |
| 5. | దైవసందేశహరుడు జిబ్రీల్ (అలై) | 16 |
| 6. | ప్రవక్త ఆజ్ఞలే మనకు శిరోధార్యం | 18 |
| 7. | ఖుర్‌ఆన్ ఛాలెంజ్ | 20 |
| 8. | ఆధునిక పాఠ్యగ్రంథం | 22 |
| 9. | మానవ విరచితం కాదు | 25 |
| 10. | మహాకవి తుఫైల్ దౌసీ పరివర్తన | 26 |
| 11. | మంత్రాలకు చింతకాయాలు రాల్తాయా? | 29 |
| 12. | చంద్రఖండన మహిమ | 32 |
| 13. | “పిచ్చి” ప్రచారం! | 35 |
| 14. | ఓ బహుదైవారాధకుడి సాక్ష్యం | 42 |
| 15. | పైశాచిక పలుకులు కాదు, పరిశుద్ధవాణి | 45 |
| 16. | క్రైస్తవులతో దైవప్రవక్త (స) చర్చలు | 48 |
| 17. | ఖుర్‌ఆన్ విశిష్ఠత | 55 |
| 18. | అవతరణకు కారణాలు | 57 |





| | | |
|---|---|---|
| 19. | ఖుర్‌ఆన్ భవిష్యత్ ప్రకటనలు | 59 |
| ✦ | ఫిరౌన్ శవం | 59 |
| ✦ | దుష్ప్రచారకుల పర్యవసానం | 60 |
| ✦ | పార్శీలపై రోమన్ల విజయం | 60 |
| ✦ | యూదులపై ముస్లింల విజయం | 62 |
| ✦ | హదీసు భవిష్యత్ ప్రకటనలు | 63 |
| 20. | విశ్వాస, అవిశ్వాసాల లక్షణాలు | 65 |
| 21. | విశ్వజనీన వాణి | 67 |
| 22. | భాష, రచన, శైలి | 69 |
| 23. | సాక్ష్యం | 70 |
| 24. | గ్రంథ పరిరక్షణ | 72 |
| 25. | ఖుర్‌ఆన్ ఇతివృత్తం | 76 |
| 26. | ఇస్లాంవ్యతిరేక శక్తుల కుట్రలు | 79 |
| 27. | కరదీపిక | 83 |
| 28. | పరణవేదమా! | 86 |
| 29. | ఖుర్‌ఆన్ హెచ్చరిక | 89 |
| 30. | పరలోకంలో ఖుర్‌ఆన్ పాత్ర | 91 |
| ✦ | హాఫిజె ఖుర్‌ఆన్ సిఫారసు | 93 |
| ✦ | ఖుర్‌ఆన్, ఉపవాసాల సిఫారసు | 94 |
| ✦ | పాపాత్ముల పశ్చాత్తాపం | 95 |

క్రైస్తవులపై ఈరాన్ అగ్నిపూజారులు సాధిస్తున్న విజయవార్తలు విని తెగ సంబరపడిపోతూ ముస్లింలను హేళనచేస్తూ ఇలా అన్నారు: "చూడండి ఈరాన్ అగ్నిపూజారులు ఎలా విజయాలు సాధిస్తున్నారో! దైవప్రవక్తలను, దివ్యావిష్కృతిని విశ్వసిస్తున్న క్రైస్తవులు వారి ధాటికి నిలువలేక పాపం చిత్తుచిత్తుగా ఓడిపోతున్నారు. అదేవిధంగా అరబ్ విగ్రహారాధకులైన మేము కూడా మీ ధర్మాన్ని నామరూపాల్లేకుండా తుడిచిపెడతాం."

అలాంటి పరిస్థితిలో రోమన్లు అనతికాలంలోనే తిరిగి విజృంభించి విజయం సాధిస్తారని క్రీ.శ. 615లో ఇలా భవిష్యత్ప్రకటన వెలువడింది:

"అలిఫ్-లామ్-మీమ్. రోమన్‌లు సమీప భూభాగం (ఈరాన్)లో తప్పకుండా పరాజయం పాలవుతారు. పరాజయం పాలైన కొన్నేండ్లలోనే వారు తిరిగి విజయం సాధిస్తారు. ఇంతకు ముందు కూడా దేవునికే అధికారం ఉండేది; ఆ తరువాత కూడా ఆయనదే అధికారం. అది దేవుడు ప్రసాదించిన విజయం పట్ల ముస్లింలు ఆనందోత్సవాలు జరుపుకునే రోజవుతుంది. దేవుడు తాను కోరిన వారికి సహాయం చేస్తాడు. ఆయన మహాశక్తిమంతుడు, అమిత దయామయుడు. దేవుడే ఈ(విజయ) వాగ్దానం చేస్తున్నాడు. ఆయన తన వాగ్దానాన్ని ఎన్నడూ భంగపరచడు. కాని చాలా మంది (ఈ వాస్తవాన్ని) గ్రహించడం లేదు." (ఖుర్ఆన్-30:1-6)

ఈ దైవసూక్తుల్లో ఒకే సమయంలో రెండు విజయాలను గురించిన భవిష్యత్ప్రకటన వెలువడింది. ఒకటి, పార్సీల (అగ్నిపూజారుల)పై రోమన్ల విజయం. రెండు మక్కా బహుదైవారాధకులపై ముస్లింల విజయం.

ఈ సూక్తులు విని మక్కా బహుదైవారాధకులు ముస్లింలను ఎద్దేవా చేశారు. ఈ భవిష్యత్ ప్రకటన గురించి హజ్రత్ అబూబకర్ (రజి)కు ఉబయి బిన్ ఖల్ఫ్ ఓ సవాలు విసిరాడు. పదేళ్ళలోగా రోమన్లు విజయం సాధిస్తే తాను అబూబకర్ (రజి)కు వంద ఒంటెలు ఇస్తానని లేకపోతే అబూబకర్ తనకు వంద ఒంటెలు ఇచ్చుకోవాలని షరతు పెట్టాడు. దీనికి హజ్రత్ అబూబకర్ (రజి) ఒప్పుకున్నారు.



ఆనాడు (క్రీ.శ. 615లో) రోమ్ చక్రవర్తి హెర్క్యులస్ భోగభాగ్యాల్లో మునిగితేలుతుండటం వల్ల రోమన్లు అడుగడుగునా ఓటమి చవిచూడ వలసివచ్చింది. క్రీ.శ. 619 నాటికి ఈజిప్టు, కాన్స్టాంటినోపిల్ రోమన్ల నుండి చేజారిపోయాయి. ఇటు ముస్లింల పరిస్థితి కూడ చాలా దయనీయంగా ఉండింది. వారి సంఖ్య చాలా తక్కువగా ఉండేది. మక్కా బహుదైవా రాధకులు దైవప్రవక్త (స)పై, ఇస్లాంధర్మంపై రకరకాల దుష్ప్రచారం చేస్తూ ముస్లింలను నానా ఇక్కట్లకు గురిచేస్తుండేవారు. ఈబాధలు పడలేక కొందరు ముస్లింలు అబిసీనియాకు వలసపోయారు.

అలాంటి పరిస్థితుల్లో రోమన్ క్రైస్తవులు ఈరాన్ అగ్నిపూజారులపై, మళ్ళీవిజయం సాధించి పూర్వవైభవాన్ని పొందగలరని, ముస్లింలు మక్కా బహుదైవారాధకులపై పదేళ్లలో విజయం సాధించగలరని ఆనాడు ఎవరూ ఊహించలేకపోయారు.

అయితే ఆ తరువాత రోమ్ చక్రవర్తి తన తప్పిదాల పట్ల పశ్చాత్తాపం చెంది నూతన ఉత్తేజంతో సమరశంఖం పూరించాడు. అతను క్రీ.శ. 623లో ఆర్మేనియాను, క్రీ.శ. 624లో ఆజర్‌బైజాన్‌ను తిరిగి చేజిక్కించుకున్నాడు. క్రీ.శ. 628లో ఈరాన్‌చక్రవర్తిని చిత్తుగా ఓడించి బందీగా పట్టుకున్నాడు. ఇటు క్రీ.శ. 624లో ముస్లింలు బదర్ యుద్ధంలో మక్కా అవిశ్వాసుల్ని ఓడించి తొలివిజయం సాధించారు. క్రీ.శ. 628లో హుదైబియా ఒడంబడిక ద్వారా అనూహ్యమైన విజయం సాధించి ఆనందోత్సవాలు జరుపుకున్నారు.

ఈవిధంగా ఖుర్ఆన్ చేసిన భవిష్యత్ ప్రకటన నిజరూపం దాల్చింది. పరిస్థితులు చకచకా మారిపోయి ఖుర్ఆన్ భవిష్యత్ ప్రకటన ఇలా నిజం కావడం చూసిన మక్కా బహుదైవారాధకులు నిర్ఘాంతపోయారు.

**యూదులపై ముస్లింల విజయం:** మక్కా శివార్లలోని హుదైబియాలో ముస్లింలు ధర్మం కోసం ప్రాణాలైనా త్యజించి పోరాడుతామని దైవప్రవక్త (స) చేతిలో చేయివేసి శపథం చేశారు. ఖుర్ఆన్ దాన్ని ప్రస్తావిస్తూ మరొక భవిష్యత్ ప్రకటన ఇలా చేసింది:

"విశ్వాసులు చెట్టు క్రింద నీచేతిలో చేయివేసి శపథం చేస్తున్నప్పుడు దేవుడు వారిపట్ల ప్రసన్నుడయ్యాడు. వారి ఆంతర్యాలస్థితి ఆయనకు తెలుసు. కనుక వారిపై ఆయన శాంతీస్థిమితాలు అవతరింపజేశాడు. బహుమానంగా వారికి సమీప విజయాన్ని, అపార సమరసొత్తు అనుగ్రహించాడు. దాన్ని వారు (త్వరలోనే) సాధిస్తారు." (ఖుర్‌ఆన్-48:18,19)

ఈ భవిష్యత్ ప్రకటన ప్రకారం ముస్లింలు మదీనాకు ఉత్తర దిశలో ఉన్న ఖైబర్‌కు వెళ్ళి అక్కడి యూదులతో యుద్ధం చేసి విజయంతో పాటు అపార సమరసొత్తు సాధించారు.

ఖుర్‌ఆన్ పూర్తిగా దైవవాణి అని చెప్పడానికి ఇలా ఎన్ని నిదర్శనాలైనా పేర్కొనవచ్చు. కాని సంకుచితదృష్టి, దురభిమానాల దర్పణాలు తీసి, విజ్ఞతా వివేచనాల సులోచనాలు ధరించినవారే ఈ నిదర్శనాల ద్వారా ఖుర్‌ఆన్ దైవవాణి అని గ్రహించగలుగుతారు.

**హదీసు భవిష్యత్ ప్రకటనలు:** ఇంతవరకు మనం ఖుర్‌ఆన్ చేసిన భవిష్యత్ ప్రకటనలను గురించి మాత్రమే తెలుసుకున్నాం. హదీసుల్లో దైవప్రవక్త (స) ఇలాంటి మరెన్నో భవిష్యత్ ప్రకటనలు చేశారు. హదీసులంటే దేవుడు పరోక్షంగా పంపిన సమాచారాన్ని దైవప్రవక్త (స) తన సొంతమాటల్లో, చేతల్లో వ్యక్తపరచిన విషయాలన్న మాట. భవిష్యత్ ప్రకటనలకు సంబంధించి నేనిక్కడ మచ్చుకు రెండు ఉదాహరణలు మాత్రమే ఇస్తున్నాను.

సత్యతిరస్కారులు దైవప్రవక్త (స)ను చంపడానికి ప్రయత్నించినపుడు ఆయన తన ప్రాణమిత్రుడు అబూబకర్ (రజి)ని, మరో ఇద్దరిని వెంటబెట్టుకొని రహస్యంగా మక్కా నుండి బయలుదేరి మదీనా దారి పట్టారు. అప్పుడు ఒక అవిశ్వాసి వాళ్ళను గురించిన సమాచారం తెలుసుకొని గుర్రం మీద అటువైపు పరుగెత్తాడు. దారిలో మూడు చోట్ల గుర్రం కాళ్ళు ఇసుకలో కూరుకుపోయాయి. దాంతో అతను తన దురుద్దేశ్యం మానుకొన్నాడు. తరువాత దైవప్రవక్త (స) దగ్గరకు వచ్చి క్షమాపణ చెప్పి వెనుతిరిగాడు.



అప్పుడు దైవప్రవక్త (స) "సురాఖా! నువ్వు కిస్రా (ఈరాన్ చక్రవర్తి) కంకణం ధరించినప్పుడు నీ పరిస్థితి ఎలా ఉంటుందో!" అన్నారు.

"ఏమిటీ! నేను కిస్రా కంకణం ధరించడమా!!" సురాఖా నోరు తెరచి సంభ్రమాశ్చర్యాలతో దైవప్రవక్త (స) వైపు చూడసాగాడు.

"ఔను నువ్వే. నువ్వు కాకపోతే ఇంకెవరు అనుకుంటున్నావు?" అన్నారు దైవప్రవక్త (స) చిరునవ్వు నవ్వుతూ.

ఈ భవిష్యత్ ప్రకటన రెండవ ఖలీఫా ఉమర్ (రజి) పాలనాకాలంలో క్రియారూపం దాల్చింది. ముస్లింలు ఈరాన్‌ని జయించిన తరువాత ఖలీఫా స్వయంగా కిస్రా కంకణం ఆయన చేతికి తొడిగారు.

హిజ్రీశకం 5వ ఏట ముస్లింలు అవిశ్వాసుల్ని నిలువరించి మదీనాను కాపాడుకోవడానికి పట్నం చుట్టూ కందకం త్రవ్వడం ప్రారంభించారు. ఆ సందర్భంలో ఒక చోట కందకంలో పెద్ద బండరాయి అడ్డువచ్చింది. దాన్ని అనుచరులు పగలగొట్టడానికి ఎంత ప్రయత్నించినా పగల్లేదు. అప్పుడు దైవప్రవక్త (స) వచ్చి మూడు దెబ్బల్లో దాన్ని తుత్తునియలు చేశారు. ఆ సమయంలో మూడు సార్లు వెలుగుకిరణాలు వెదజల్లాయి. దానికి శిష్యులు కారణం అడిగినప్పుడు దైవప్రవక్త (స) ఇలా సమాధానమిచ్చారు:

నేను మొట్టమొదట పలుగుతో ఆ రాయి మీద కొట్టినప్పుడు దైవదూత జిబ్రీల్ ప్రత్యక్షమై నాకు యమన్ దేశపు తాళపుచెవులు ఇచ్చారు. రెండవసారి కొట్టినప్పుడు సిరియా దేశపు తాళపుచెవులు అప్పగించారు. మూడవసారి కొట్టినప్పుడు ఈరాన్ దేశపు తాళపుచెవులు అందించి 'ఈ మూడు దేశాలు మీ అనుచర సముదాయం అధీనంలోకి వస్తాయి' అన్నారాయన."

యమన్ దైవప్రవక్త(స) జీవితకాలంలోనే ముస్లింల అధీనంలోకి వచ్చింది. సిరియా వైపు దండయాత్రలు మొదటి ఖలీఫా అబూబకర్ (రజి) పాలనా కాలంలోనే ప్రారంభమయ్యాయి. రెండవ ఖలీఫా ఉమర్ (రజి) పాలనా కాలంలో సిరియా పూర్తిగా ముస్లింల అధీనంలోకి వచ్చింది. ఈరాన్ వైపు

